మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
# ఉత్తరాంధ్ర జిల్లాలు

మంగళవారం | 14 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 12



2వ పేజీలో

## పీజీఆర్ఎస్ వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు 334 వినతులు అందజేత



2వ పేజీలో

## ఫిర్యాదు దారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు

విజయనగరం
జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



2వ పేజీలో

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో
## 130 ఫిర్యాదులు స్వీకరణ

**విశాఖపట్నం , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నగర పోలీసు ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈరోజు పెద్ద ఎత్తున స్పందన లభించింది.



9వ పేజీలో

## రామాటాకీస్ కూడలిలో ఘోర రోడ్డు ప్రమాదం..మహిళ మృతి

**విశాఖపట్నం , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నగరంలోని రామాటాకీస్ కూడలిలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు

# రిజర్వు వైద్యాధికారులకు ఉన్నత బాధ్యతలు!?

- విధులకు పంపకుండా
జిల్లా వైద్య కేంద్రంలోని విధులు నిర్వహించేలా ఏర్పాట్లు.!?
- ఈ గోప్యతకు కారణం ఏమిటి!?




2వ పేజీలో



## విశాఖలో భార్యపై కిరాతకంగా దాడి చేసిన భర్త

- కేజీహెచ్ లో
చికిత్స పొందుతున్న బాధితురాలు


2వ పేజీలో

శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ అమ్మవారి ఆశీస్సులతో.. అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ..
శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు స్వాగతం





ఆర్. రాజేశ్వరరావు
(కొమ్మంగి ఆర్.ఎం.పి డాక్టర్)



2వ పేజీలో

## కపిల్ ను కలిసిన గంటా

శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు స్వాగతం...
శ్రీ అమ్మవారి ఆశీస్సులతో... అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ..







దురియా హేమంత్ కుమార్
దురియా పుష్పలత
చింతపల్లి మాజీ సర్పంచ్

మత్స్యరాస విశ్వేశ్వర రాజు
పాడేరు శాసన సభ్యులు

# 130 ఫిర్యాదులు స్వీకరణ

**ఒకటి తరువాయి** నగర పోలీసు సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మొత్తం 130 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి ప్రత్యక్షంగా హాజరై ఫిర్యాదులను స్వీకరించారు. నగరంలోని ఉపవిభాగ అధికారులతో పాటు పోలీసు స్థావరాల పరిశీలకులు, ఉపపరిశీలకులు దూరదర్శన సమావేశం ద్వారా పాల్గొని ఫిర్యాదుల పరిష్కారంపై చర్చించారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను నివేదికల రూపంలో కమిషనర్‌కు అందజేశారు. అనంతరం కమిషనర్ స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే సంప్రదించి, చట్టపరమైన చర్యలు తీసుకుని సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వేదికలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యభర్తల మధ్య గొడవలు, మోసపూరిత వ్యవహారాలు, పౌర సంబంధిత వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర పోలీసులు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో వేగం పెంచి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# రిజర్వు వైద్యాధికారులకు ఉన్నత బాధ్యతలు!?

**ఒకటి తరువాయి** **అనకాపల్లి / పాడేరు , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** వైద్యాధికారులు సెలవు పెడితే ఆ స్థానంలో విధులు నిర్వహించాల్సిన వైద్యాధికారులను విధులకు పంపకుండా వారికి ఉన్నత పదవులు కట్టబెట్టి నిబంధనలను అటకెక్కిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కేంద్రం లో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న డాక్టర్స్ అవసర నిమిత్తం సెలవు తీసుకొని వెళ్తే ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వీధుల కొరకు ఉపయోగించటానికి 3/ముగ్గురు వైద్య అధికారులను నియమించింది. అయితే ఎవరైనా వైద్యులు సెలవు పెడితే రిజర్వ్‌లో ఉన్న ఈ ముగ్గురు వైద్యులను ఒకరిని పంపించాల్సి ఉంది కానీ జిల్లా వైద్యాధికారీవారిని పంపించ కుండా జీతం లో నెలకు 10% తీసుకుంటూ జిల్లా కేంద్రం లో కొనసాగించేలా ఏర్పాట్లు చేశారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ముగ్గురు వైద్య అధికారులు వచ్చి సంవత్సరం కూడా పూర్తి కాకుండా మరియు వారి ప్రొబేషనరీ పీరియడ్ అవ్వని వారిని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ గా ఎలా నియమించారో అంత చిక్కడం లేదనే విమర్శలు లేకపోలేదు. డాక్టర్. నారాయణ జిల్లా లో ఉన్న వైద్య అధికారుల కంటే జూనియర్ అయినప్పటికీ అతనికి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా నియమించిన తీరు. డిఎల్‌ఓ సెక్షన్ లో వచ్చే సొమ్మును కాజయ్యలనే ఆలోచనతో గిరిజన వైద్య అధికారులకు బాధ్యతను అప్పుజెప్పకుండా నాన్ లోకల్ మరియు కొత్తగా వచ్చిన వారితో బేరసారాలు మాట్లాడుకొని మిగతా వారిని ఇబ్బంది పెట్టే విధం గా వ్యవహారం కొనసాగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. వాస్తవంగా జిల్లాలోని వైద్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు సెలవుపై వెళితే ఆ స్థానంలో ఈ ముగ్గురిలో ఒకరు వెళ్లి విధులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ అటువంటి విధులు నిర్వహించకుండా వారికి సీనియార్టీ లేకపోయినా జిల్లా కేంద్రంలోని ఉన్నత బాధ్యతలు అప్పగించడం పై సర్వత్ర విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. ఈ విషయమై అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్యాధికారిని వివరణ కోరేందుకు మనం ప్రతినిధి ప్రయత్నించినప్పటికీ పూర్ణ స్పందించడం లేదు. (ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు రేపటి కథనంలో.

# పీజీఆర్ఎస్ వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**ఒకటి తరువాయి** **విశాఖపట్నం , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** పీజీఆర్ఎస్ వేదికగా ప్రజల నుంచి వచ్చిన వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, సంతృప్తికర రీతిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ సమీక్షలో ఆయన అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారుతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. చర్యలపై సంబంధిత అధికారులకు తగిన విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 334 వినతులు నమోదయ్యాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59, జీవీఎంసీకు చెందినవి 83, పోలీస్ శాఖకు చెందినవి 23, ఇతర శాఖలకు చెందినవి 169 వినతులు ఉన్నాయి. పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏడీసీ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించగా, రెవెన్యూ క్లినిక్ లో ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# విశాఖలో భార్యపై కిరాతకంగా దాడి చేసిన భర్త

**ఒకటి తరువాయి** **విశాఖపట్నం , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖలో ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద గల భీమ్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న శ్రీవాణి అనే మహిళను ఆమె భర్త కొల్లి రామనాయుడు కిరాతకంగా హింసించి రక్తం వచ్చినట్టు కొట్టి,ఆమెపై దాడి చేశాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకొని ఆమెను విశాఖ కేజీహెచ్ కు తరలించారు. ప్రస్తుతం ఆమె కేజీహెచ్ లో ఐసీయూలో వైద్యం పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న విశాఖ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు, విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి వైసిపి మహిళా నేతలతో కలిసి సోమవారం కేజీహెచ్ లో వైద్యం తీసుకుంటున్న ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య వివరాలను,ఆమెకు అందిస్తున్నటువంటి వైద్య సదుపాయాలు గూర్చి వైద్యులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం విశాఖ సిపి కార్యాలయంలో విశాఖ సిపి శంక బ్రత బాగ్చిను నేరుగా కలిసి బాధిత మహిళకు జరిగిన అన్యాయాన్ని వివరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని సిపికు వివరించి,కిరాతక భర్త పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. అనంతరం పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ విశాఖలో గల ఆర్ డబి జంక్షన్ వద్ద భీమ్ నగర్ లో నివాసం ఉంటున్న శ్రీవాణి అనే మహిళకు 2021 వ సంవత్సరంలో కొల్లి రామనాయుడు అనే వ్యక్తితో వివాహం జరిగిందని,వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఆమె భర్త చాలా కాలం నుంచి ఆమెతో గొడవలు పడుతూ చిత్రహింసలు పెడుతున్నారని,ఇటీవల రాత్రిపూట ఇంటికి వచ్చిన ఆమె భర్త తన బూట్లు ఎందుకు ఉతకలేదు అనే కారణంతో ప్యాంటు బెల్టుతో ఇష్టానుసారంగా కొట్టి,తన పీకపై కాలు వేసి చిత్ర హింసలు పెట్టి తీవ్రంగా దాడి చేశారని తెలుసుకొని ఆమె కుటుంబ సభ్యులు రక్తపు మడుగులలో ఉన్న ఆమెను వైద్యం నిమిత్తం స్థానిక హాస్పిటల్ కు, నర్సీపట్నం హాస్పిటల్ కు తరలించినప్పటికీ ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పేసరికి బాధిత మహిళను విశాఖ కేజీహెచ్




లో ఐసీయూలో వైద్యం అందిస్తున్నట్లు తెలుసుకున్నామని అన్నారు. విషయం తెలిసిన వెంటనే విశాఖలో వైసీపీ మహిళా నేతలంతా కలిసి సోమవారం ఆమెను పరామర్శించడం జరిగిందని ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆమెకు అందిస్తున్న వైద్య సదుపాయాలను గూర్చి వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరినట్లు రమణ కుమారి పేర్కొన్నారు. అనంతరం విశాఖ సీపీ కార్యాలయంలో సిపి శంక బ్రత బాగ్చిను నేరుగా కలిసి బాధిత మహిళకు జరిగిన అన్యాయాన్ని వివరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని సిపికు వివరించి,కిరాతక భర్త పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విశాఖలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరుగుతూనే ఉన్నాయని, ఎటువంటి కారణం లేకుండా మహిళను చిత్రహింసలు పెట్టాలనే ఉద్దేశంతో శ్రీవాణిను ఆమె భర్త ఇష్టానుసారంగా కొట్టి ఆమెకు నరకయాతన చూపించాడని,ఆమె పిల్లల సైతం తన తల్లిని ఏ విధంగా తన తండ్రి హింసించాడో చెబుతున్న మాటలు విన్న తరువాత తన హృదయం రగిలిపోయిందని, ఇటువంటి కిరాతక వ్యక్తిపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని విశాఖ సిపిను కోరినట్లు పేడాడ రమణి కుమారి తెలిపారు. బాధిత మహిళకు వైసిపి తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు పెనుమత్స శ్రీదేవి వర్మ ,ఉపాధ్యక్షురాలు పార్వతి,దక్షిణ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు బంగారమ్మ,పద్మజ, లక్ష్మి,రోజా కుమారి,రమణి పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు

**ఒకటి తరువాయి** **విజయనగరం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 50 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 10, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, చీటింగుకు సంబంధించి 6, నగదు వ్యవహారాలకు సంబంధించి 5, ఇతర అంశాలకు సంబంధించినవి 25 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలను గుర్తించి, చట్ట వరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, 7 దినాల్లో ఫిర్యాదుదారులసమస్య లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిసిఆర్బి సిఐ కే.కుమార స్వామి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎస్ఐలు రాజేష్, ప్రభావతి సిబ్బంది పాల్గొన్నారు.

# కపిల్ ను కలిసిన గంటా

**ఒకటి తరువాయి** **ఆనందపురం , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** విశాఖ అంటే తనకెంతో ఇష్టమని.. తొందర్లోనే సందర్శిస్తానని క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్ అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన మిత్రులతో హైదరాబాద్ లో కలిసినప్పుడు విశాఖ రావాలని కోరగా తప్పకుండా వస్తానని.. గోల్ఫ్ కూడా ఆడదామని కపిల్ చెప్పారు. 1983లో దేశానికి మొట్ట మొదటి వరల్డ్ కప్ అందించిన టీమిండియా కెప్టెన్ కపిల్ దేవ్ 43 ఏళ్ల క్రితం నాటి క్రికెట్ గురించి.. నేటి తరం క్రికెట్ గురించి.. మాట్లాడారు. అరుదైన క్రికెట్ జ్ఞాపకాలను పంచుకున్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి కపిల్ దేవ్ కు గంటా వివరించారు. సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖ పర్యటన కోసం ఎదురు చూస్తున్నానని కపిల్ తెలియజేశారు.

## ప్రజా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి : ఎస్పీ కే.వి. మహేశ్వర్ రెడ్డి




**శ్రీకాకుళం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కరించి, అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర్ రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ మొత్తం 72 మంది ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వాటిని సమగ్రంగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.స్వీకరించిన అర్జీలను తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి ,చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితు లకు న్యాయం చేయాలని ఆదేశిం చారు. ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పరిష్కారం చూపాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు .ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత కాలంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారుల ను ఆదేశిం చారు.మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు 72 కాగా, వాటిలో కుటుంబ సమస్యలు, మోసపూరిత కేసులు, ఆస్తి వివాదాలు, సివిల్, సైబర్ ఇతర అంశాలకు సంబంధించినవి ఉన్నాయి.

## ఆటో బోల్తా:యువకుడు దుర్మరణం





**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ):** స్థానిక పోలీ స్ స్టేషన్ పరిధిలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువ కుడు మృతి చెందాడు. ఈ ఘటనపై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆనంద పురం మండలం కణమాం గ్రా మానికి చెందిన బంక పైడిరాజు (25) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. అయితే గుడిలోవ లోని శివాల యంలో దర్శనం ముగించుకుని తన ఇంటికి బయలుదేరాడు. గుడిలోవ కొండ నుంచి కణ మాం గ్రామానికి వస్తుండగా విజ్ఞాన విహార్ స్కూల్ సమీపం లో ఆటో వేగాన్ని నియంత్రిం చలేకపోవడంతో అదుపుతప్పి ఎడమ వైపున ఉన్న చిన్న గోతిలో అతని వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పైడిరాజుకు తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్ ద్వారా పినాకిల్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ పైడిరాజు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి బంక సన్యాసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏయూ ఉత్సవాల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా




**గాజువాక , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సోమవారం గాజువాకలో నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ విద్యా సేవలు, పరిశోధనలో సాధించిన ఘనతలను ప్రశంసిస్తూ, ప్రతి విద్యార్థి సమయపాలన మరియు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ శక్తి" అవగాహన సదస్సు"



**చోడవరం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకశ్రీ, ఉమెన్ ఎంపవర్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం “స్త్రీ శక్తి” అవగాహనా సదస్సు” నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వశ్రీ, ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 2023 చట్టసభలో మహిళా బిల్లును ఉద్దేశించి, మహిళలకు చట్టసభలలో 331/2 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్టు చెప్పారు. 2029 ఎలక్షన్ సందర్భంగా రిజర్వేషన్ అమలు చేసే ప్రక్రియ గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చోడవరం ఏ ఎస్ ఐ, డి ఎస్ ఎం కుమారి మాట్లా డుతూ ప్రతి విద్యార్థిని సమాజంలో జరుగు తున్న మంచి చెడ్డలను అవగాహన కలిగిం చుకొని, తనను తాను తీర్చిదిద్దుకున్నప్పుడే మహిళా సాధికారిక సాధ్యపడుతుందని విద్యార్థులకు సూచించారు. మహిళా పోలీస్ పద్మ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఇతర చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ డిఎస్ఎన్ కుమారి ఇతర అధ్యాపక బృందం అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు.

అనంతరం అంబేద్కర్ రచించిన పుస్తక రచనలపై వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. ఆంగ్ల అధ్యాపకులు హెచ్వో డి డాక్టర్ మల్లి బాబు , వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డి.మా ల్యాద్రి,బి.పిచ్చమ్మ, సీనియర్ అధ్యాపకులు హెచ్ సుధీర్, వి అప్పల నాయుడు, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శ్రీ వెంకటేష్,సరస్వతీ, రామలక్ష్మి, కోమల, కామర్స్ శ్రీనివాసరావు, డాక్టర్ సంతోష్, హేమ గణేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గృహ సందర్శన ద్వారా పిల్లలకు అదనపు పౌష్టికాహారం : సెక్టర్ సూపర్వైజర్ కృష్ణవేణి





**అనంతగిరి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :**మండలం లోని రొంపల్లి అంగన్వాడి కేంద్రం గుమ్మకోట సెక్టర్ సూపర్వైజర్ జి కృష్ణవేణి, పైనంపాడు పంచాయితీ లో షేక్ సఖీల ఆధ్వర్యంలో పోష ణ పక్వాడ- 2026 కార్యక్ర మాన్ని సోమవారం వేరువేరు గా నిర్వహించారు. అవగా హన కార్యక్రమం లో భాగం గా వారు అవగాహనాచేస్తూ రెండవ థీమ్ 0 -3 సంవత్స రంల పిల్లల మెదడు అభి వృద్ధికి ప్రారంభ దశ ప్రేరణ మీద తల్లిలకు అంగన్వాడీ వర్కర్లకు అవగాహన కల్పిం చారు. 0-3 పిల్లల మెదడు మనం చేసే ప్రేరణ బట్టి తల్లి గర్భిణీగా ఉన్నప్పటి నుండి పౌష్టికాహారం తీసుకోవడం సెల్ ఫోన్లు వినియోగి ంచకు ండా ఉండటం వలన జంక్ ఫుడ్ తీసుకోకుండా ఉండటం వల్ల పుట్టిన నుండి పిల్లలలో ప్రేరణ జరగడం వల్ల మెదడు అభివృద్ధి అనేది 85 శాతం అభివృద్ధి అనేది జరుగు తుందని తెలియజేశారు. అంగన్వాడి సెంటర్ నుంచి వస్తున్న ఆహారాన్ని ఎలా వినియోగించుకోవాలో తల్లులకి తెలియజేసారు. అలాగే గృహ సందర్శన ద్వారా పిల్లలకు అదనపాహారాన్ని అందించడం పిల్లల్లో ప్రేరణ కలిగించడం పుట్టిన నుండి రెండు సంవత్సరాల వరకు ప్రతి మెయిల్ స్టోన్ నెలల బట్టి జరుగుతున్నాయా లేవని గమనించడం ద్వారా పిల్లల్లో అభివృద్ధి అనేది జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడి వర్కర్ హోమ్ విజిట్లు కచ్చితంగా చేసి తల్లిలకు తగిన అవగాహన కల్పించాలని వివరించారు.

# ఎండ తీవ్రతలో ఉపాధి హామీ పనులు..!! విలవిలలాడుతున్న శ్రామికులు



**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** గ్రామీణ ప్రాంతాల్లో ఎండలు రోజురోజుకు తీవ్రమవుతున్నప్పటికీ, ఉపాధి హామీ పనుల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడం కార్మికుల్లో ఆందోళనకు దారితీస్తోంది. మండుతున్న ఎండలోనే పనులు కొనసాగుతుండటంతో, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అనేక గ్రామాల్లో చెరువుల తవ్వకం, కాల్వల శుభ్రపరిచే పనులు, మట్టి పనులు వంటి కఠినమైన శారీరక శ్రమ అవసరమయ్యే పనులు కొనసాగుతున్నాయి. “పోయిన చెరువు” వంటి పనుల్లో పాల్గొనే కార్మికులు నేరుగా ఎండలో పని చేయాల్సి రావడం వల్ల డీహైడ్రేషన్, తలనొప్పి, వాంతులు, సన్‌స్ట్రోక్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కొంతమంది కార్మికులు మధ్యలోనే అస్వస్థతకు గురవుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, పనుల సమయాల్లో గానీ, విధానాల్లో గానీ ఎలాంటి మార్పులు చేయకపోవడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. జీవనోపాధి కోసం కార్మికులు తప్పనిసరిగా పనికి హాజరవుతుండటంతో, ఆరోగ్యాన్ని పణంగా పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో తగిన వైద్య సదుపాయాలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది. చిన్నపాటి అనారోగ్య సమస్యలు కూడా సమయానికి చికిత్స అందక పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పెద్దవయస్కులైన కార్మికులు ఈ పరిస్థితుల్లో ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు, కార్మికులు ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని కోరుతున్నారు. కనీసం పనిస్థలాల్లో తాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, వృద్ధ కార్మికులకు సడలింపులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఎండ తీవ్రత తగ్గే వరకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా, ఉపాధి హామీ పనులు గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నప్పటికీ, ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికుల ఆరోగ్యం రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే ఈ పరిస్థితులు మరింత తీవ్రమై కార్మికుల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడాలి

## నారీ శక్తి వందన్ సమ్మేళనంలో జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్

**అనకాపల్లి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** మహిళా సాధికారతకు మరింత బలమైన అడుగులు వేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడాల్సిన అవసరం ఎంతైనాఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పిలుపునిచ్చారు. సోమవారం ఢిల్లీ లో విజ్ఞాన్ భవన్ లో మహిళా సాధికారత, నాయకత్వంపై నిర్వహించిన సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, ఢిల్లీ ముఖ్య మంత్రి రేఖ గుప్తా, కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్న పూర్ణ దేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ మహిళల పాత్రను వికసిత భారత్ 2047 దిశగా మరింత బలోపేతం చేస్తుందన్నారు. గ్రామ స్థాయి నుండి పార్లమెంట్ వరకు మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడమే ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.అనకాపల్లి కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుండి వర్చు వల్ గా పాల్గొని వీక్షించిన జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, ఐ.సి.డి.ఎస్, డి.ఆర్డి.ఎ పథక సంచాలకులు సూర్య లక్ష్మి, శచి దేవి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ హైమవతి, డి సి పి ఓ రమేష్, స్వయం సహాయక సంఘాల మహిళ సభ్యులు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఉండే పిల్లలకు పెట్టె ఆహారం నాణ్యమైశీదిగా ఉండాలన్నారు. పిల్లలకు మీరు ఆహారం పెట్టినప్పుడు ఎల ఉంది బాగుందా, లేదా అని అడగాలన్నరు. పిల్లలకు ఆహారం ఇష్టంగా పెట్టాలని అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సూచించారు. తమ పిల్లలను మీ చేతుల్లో పెట్టె తల్లికి నమ్మకం కలిగేలా మీరు పిల్లలకు తల్లిలానే చూసుకోవాలని, పిల్లల ప్రేమ పొందడం, వారికి మన ప్రేమను పంచినప్పుడే మనసుకు ప్రశాంతత, బాధ్యతల పట్ల గౌరవం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలని, అప్పుడే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాలను కాన్వెంట్ ల్లా తయారు చేయాలని అప్పుడే పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో ఆనందంగా ఉంటారన్నరు. అంగన్వాడీ కేంద్రంలో పని చేసే సిబ్బందికి అనారోగ్య సమస్య వస్తే గ్రామం మొత్తం మన వెంటే ఉండేలా గ్రామస్తులతో సిబ్బంది మమేకమవ్వాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, శిక్షణా కార్యక్రమాలు, మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకుంటే మహిళలు ఆర్థికంగా మరింత బలపడతారని తెలిపారు. మహిళల విద్య, ఆరోగ్యం, భద్రత, ఉపాధి వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో బాలికల విద్యాభివృద్ధికి చేపడుతున్న చర్యలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకు అమలు చేస్తున్న కార్యక్రమాలు, మహిళలపై జరిగే వేధింపుల నివారణకు ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలపై పని తీరుపై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళలు తమ హక్కులు, అవకాశాలపై అవగాహన పెంచుకుని సమాజంలో నాయకత్వాన్ని చేపట్టాలని సూచించారు. నారీ శక్తి వందన్ సమ్మేళనం మహిళలకు కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తుందని, మహిళల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వంతో పాటు సమాజం కూడా మహిళా సాధికారతకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలు స్వీయ నమ్మకంతో ముందుకు సాగితే దేశ అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

# శివాజీ పార్క్ లో పాములు బెడద : పట్టించుకోని అధికారులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** శివాజీ పాలెం సమీపానగల శివాజీ పార్కులో పాములు ఉన్నాయని పలువురు వాపోతున్నారు చాలామంది పర్యాటకులు వాకింగ్ చేసేవారు ఈ పాములు చూసినట్లుగా చెబుతున్నారు ట్రాక్ పైన నడుస్తున్నప్పుడు మా ముందరే పాములు వెళ్తున్నాయని మాకు భయమేస్తుందని విజయభూమికి తెలిపారు

నగరంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు శివాజీ పార్కు ను సందర్శిస్తుంటారు అయితే ఇటీవల కాలంలో వీరికి పాములు కనబడడంతో ఆవేదన చెందుతున్నారు రాత్రి అయితే శివాజీ పార్క్ వెళ్లడానికి భయపడు తున్నారు అయితే శివాజీ పార్క్ లోనికి వెళ్లడానికి ఎంట్రన్స్ టికెట్ పెట్టే శ్రద్ధ ఈ పాముల నివారించడంలో శ్రద్ధ కనపరచడం లేదు జీవీఎంసీ వారు శివాజీ పార్క్ ఎంట్రన్స్ కు ఇతరులకు కాంట్రాక్ట్ ఇచ్చారు వీరు పర్యాటకుల నుండి ప్రవేశ రుసుమును వసూలు చేస్తున్నారు. చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవారు వరకు ఈ శివాజీ పార్క్ లో సాయంత్రం అయితే ఆహ్లాద వాతావరణంలో కాలం గడుపుతున్నారు అయితే ఇటువంటి వారికి పాములు కనబడటంతో చాలా భయపడుతున్నారు.

ఈ పార్క్ అంతా శుభ్రంగా లేకపోవడం ఎక్కడబడితే అక్కడ కొబ్బరి కొమ్మలు గుట్టలుగా ఉండడం పుట్టలు అధికంగా ఉండడం ఈ పాములు ఎక్కువగా పెరగడానికి కారణాలు అవుతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టి పాములను నివారించాలని పలువురు పర్యాటకులు కోరుతున్నారు అయితే ఇక్కడ చిన్న పిల్లలు ఆడుకోవడానికి కొన్ని సామాగ్రి ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు వస్తున్నారు . అసలే పాఠశాల మరియు కాలేజీలు సెలవులు అవడంతో అనేకమంది చిన్నారులు ఇక్కడికి వచ్చి ఆటలు ఆడుకుంటున్నారు ఈ తరుణంలో పాములు ఉండడం అనేది ఇక్కడ మంచిది కాదని వాటిని అరికట్టాలని పలువురు కోరుతున్నారు దీనిపై జీవీఎంసీ అధికారులు తగు చర్యలు చేపట్టి పర్యాటకులకు వాకర్స్ కు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా చూడాలని అంతేకాకుండా పార్కును సందర్శించే వారికి పరిశుభ్ర వాతావరణ కల్పించాలని వారు కోరుతున్నారు

# అక్రమంగా తరలిస్తున్న 49.147 కిలోల గంజాయి స్వాధీనం : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** విజయనగరం 1వ పట్టణం మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఒడిస్సా నుండి బెంగుళూరుకు గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 40 ప్యాకెట్లలోగల 49.147 కిలోల గంజాయి, రూ.650/-ల నగదు, రెండు సెల్ ఫోన్లును సీజ్ చేసి, నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 13న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ విజయనగరం పట్టణం రైల్వే స్టేషను వెనుకనగల గూడ్స్ షెడ్ రోడ్డు నందు ఒక మహిళతో సహా నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లుగా విజయనగరం 1వ పట్టణ మరియు జిల్లా టాస్క్ ఫోర్సు పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఏప్రిల్ 13న పోలీసులు రైడ్ చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని, వారి బ్యాగులను తనిఖీ చేయగా 40 ప్యాకెట్లలోగల 49.147 కిలోల గంజాయి గుర్తించామని, వారి వద్ద నుండి రెండు సెల్ ఫోనులను మరియు రూ.650/-ల నగదును సీజ్ చేసి, పట్టుబడిన నలుగురు నిందితులను విచారణ చేసామన్నారు. విచారణలో పట్టుబడిన నిందితులను (ఎ-1) కర్ణాటక రాష్ట్రం, షిమోగా జిల్లా, బీదర పోస్టు, జయంతి గ్రామంకు చెందిన వరుణ్ కుమార్ మణి (23 సం.లు) (ఎ-2) కర్ణాటక రాష్ట్రం, చీక మంగుళూరు జిల్లా, డోర్నా పోస్టు, భైరావురా గ్రామానికి చెందిన నిషా బైరపురా హరీష్ (19 సం.లు) (ఎ-1 భార్య) (ఎ-3) కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లా, బీదర్ మండలం, డైరీ గ్రామానికి చెందిన ప్రదీప్ సురేష్ (22 సం.లు) (ఎ-4) కర్ణాటక రాష్ట్రం, శివమొగ్గ జిల్లా, భద్రావతి తాలూకా బిలకి గ్రామానికి చెందిన అభిలాష్ రవిరావు (21 )గా గుర్తించామన్నారు. ఇటీవల (ఎ-1) వరుణ్ కుమార్ మణి (ఎ-2) నిషా బైరిపురా హరీష్ లకు వివాహం జరిగినట్లు, వారి జీవనోపాధికి డబ్బులు సరిపోకపోవడంతో కర్ణాటక రాష్ట్రంకు చెందిన మౌలా భాయ్ అనే వ్యక్తి సూచనలతో గంజాయి వ్యాపారం చేసి డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో మరో ఇద్దరు నిందితులతో కలిసి ఒడిస్సా రాష్ట్రం రాయఘడ వెళ్ళి, నీలూ భాయ్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, తిరుగు ప్రయాణంలో విజయనగరం పట్టణంకు చేరుకొని, పోలీసులకు



పట్టుబడ్డారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.గంజాయి నియంత్రణకు ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని అందించాలని, గంజాయి రవాణ, వినియోగం, విక్రయం గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972, డయల్ 112/100కు సమాచారం అందించాలన్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు, గంజాయిని సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ప్రొబేషనరీ ఎస్ఐ జి. కమల భార్గవ్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

### క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే పి.డి.యాక్ట్ ప్రయోగిస్తాం

జిల్లాలో ఆన్ లైను, ఆఫ్ లైను క్రికెట్ బెట్టింగులు, ఆర్గనైజ్డ్ గ్యాంబ్లింగులు నిర్వహించినా, గంజాయి విక్రయాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన పాత కేసులను పరిశీలించి, మళ్ళీ నేరాలకు పాల్పడకుండా వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయడం, వారి ఆస్తులను అటాచ్ చేయడంతోపాటు, వారిపై పి.డి. యాక్టు కూడా ప్రయోగిస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.గ్యాంబ్లింగు, బెట్టింగుల ద్వారా డబ్బులు సంపాదించడమన్నది ఎన్నడూ జరగదని, అనవసరంగా ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకోవద్దని, కుటుంబాలను అంధకారంలోకి నెట్టవద్దని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు. క్రికెట్ బెట్టింగులకు పాల్పడకుండా యువతను చైతన్యపర్చేందుకు కౌన్సిలింగు చేస్తున్నామని, గెస్టు హౌస్లు, హాస్టల్స్, లాడ్జిలు, కళాశాలలను ఆకస్మికంగా సందర్శించి, వారి మొబైల్ ఫోన్లును పరిశీలించి, బెట్టింగు యాప్ లను తొలగిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. బెట్టింగులు, గంజాయి, ఆర్గనైజ్డ్ గ్యాంబ్లింగ్ గురించి సమాచారం ఉంటే తనకు నేరుగా మెసేజ్ చేయాలన్నారు. డయల్ 100/112 లేదా 1972 కూడా సమాచారం అందిస్తే, దాడులు చేసి, వారిపై కఠిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ తెలిపారు.

# ఘోసాసుపత్రిలో ఘోరం



- నొప్పులు పడుతున్న గర్భిణీలను వదిలేసి సంబరాలు చేసుకున్న స్టాఫ్
- ప్రభుత్వ ఆదేశాలు ఖాతరు చేయని ఏపీజీఈఏ నేత
- డ్యూటీ ఎగ్గొట్టి భారీగా బర్త్డే వేడుకలు...
- హెడ్ నర్సు శాంతమ్మ ఆధ్వర్యంలో విధులకు డుమ్మా కొట్టిన స్టాఫ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** విక్టోరియా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషా ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీజీఈఏ) ప్రతినిధి, హెడ్ నర్స్ జి. శాంతమ్మ ఆధ్వర్యంలో తాజాగా ఘనంగా నిర్వహించారు. ఇలాంటి వేడుకలు నిర్వహించరాదని వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలి వెల్ఫేర్ వీర పాండ్యన్ మార్చి 18న సర్క్యులర్ మెమో జారీ చేశారు. ప్రభుత్వ అస్పత్రులలో ఇలాంటి వేడుకలు నిర్వహించడం వల్ల రోగుల సేవలకు ఆటంకాలు ఏర్పడుతాయని ప్రభుత్వం గుర్తించింది. బర్తడే పేరిట ప్రభుత్వ అస్పత్రులలో ఉద్యోగులు విధులకు డుమ్మా కొడుతూ రోగులకు యిబ్బంది కలిగిస్తున్నారని సిటీజన్స్ రైట్స్ ప్రతినిధి వై. సూర్యనారాయణ చేసిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టింది. అస్పత్రులంటే ఎమర్జెన్సీ సేవలకు సంభందించినవి కావడంతో ఒక్క నిమిషం విధులకు దూరంగా వున్నా రోగుల సేవల్లో ఎంతో కొంత నష్టం కలుగుతుందన్న ప్రభుత్వ ఉద్దేశ్యంతో ఈ ఆదేశాలను జారీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలు, ఆస్పత్రి పరిధిలో ఇలాంటి వేడుకలు..జన సమీకరణ వంటి కార్యకలాపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఆదేశాల్లో హెచ్చరించారు. సంబంధిత అధికారులు కూడా ఇలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు. అయితే నిస్సిగ్గుగా వీజీహెచ్‌లో ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. తమ యూనియన్ పేరు ప్రతిష్టలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించుకోవడానికి హెడ్ నర్స్ చేసిన కుట్రలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషా ప్రసాద్ ఇరుక్కున్నారు. ఉద్యోగులు ఎవరైనా ఇలాంటి వేడుకలు చేస్తే చర్యలు తీసుకోవాల్సిన సూపరింటెండెంటే హెడ్ నర్స్ శాంతమ్మ మాటలు నమ్మి వేడుకల్లో పాల్గొనడం పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఘోషాస్పత్రిలో బర్తడే, ప్రైవేట్ వేడుకలు చేసిన, పాల్గొన్న అధికారులు, స్టాఫ్ పై ఎలాంటి చర్యలు ఎవరు తీసుకుంటారన్నదానిపై వైద్య ఉద్యోగాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సంఘటనపై విచారణ కమిటీ వేసి మరింత లోతుగా విచారణ చేపడితే మరిన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయని రోగులు భావిస్తున్నారు.

# భోగాపురం వరకు మెట్రో టీ సెజ్ కు అనుసంధానించాలి : ఎండీ రామకృష్ణారెడ్డితో గంటా



**విశాఖపట్నం, మనం న్యూస్:** రుషికొండ ఐటీ సెజ్ కు మెట్రో సేవలు అందించాలని..భోగాపురం వరకూ పొడిగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. విశాఖ వచ్చిన మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని మెట్రో గురించి చర్చించారు. కొమ్మాది వరకు ప్రతిపాదించిన మెట్రో ను భోగాపురం వరకు పొడిగిస్తే ఎయిర్ పోర్టు యూజర్స్ కు ఉపయోగపడడంతో పాటు ఆ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని గంటా అభిప్రాయపడ్డారు. రోడ్డు సౌకర్యం సహా మెట్రో కూడా అందుబాటులో ఉంటే విశాఖ నుంచి భోగాపురం వెళ్లే ప్రయాణికులు రాకపోకలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. రుషికొండలో కాగ్నిజెంట్, యాక్సెంచర్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ ఐటీ సంస్థలు ఏర్పాటు కానుండడంతో మెట్రో లైన్ ను ఆ ప్రాంతానికి అనుసంధానిస్తే ఐటీ ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. విశాఖలో 4 కారిడార్ల కింద మొత్తం 76.90 కిలో మీటర్ల మెట్రోను ప్రతిపాదించినట్టు రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మొదటిదశలో రూ. 11,498 కోట్లతో 46.23 కిలో మీటర్ల లైన్ నిర్మిస్తున్నామన్నారు. సుమారు 100 ఎకరాల భూ సేకరణ కోసం రూ. 882 కోట్లు వెచ్చిస్తున్నామని తెలియజేశారు. నేషనల్ హైవే మీదుగా 10 ఫ్లయ్ ఓవర్లు నిర్మించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలు అధిగమించవచ్చని చెప్పారు.

# గూగుల్ డేటా సెంటర్ భూసేకరణపై అయోమయం - ఆందోళనలో రైతులు



**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం తర్లువాడలో ప్రతిపాదిత గూగుల్ డేటా సెంటర్ భూసేకరణ ప్రక్రియపై స్థానిక రైతులలో ఆందోళన వ్యక్తమవుతోంది. భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం, ఉపాధి కల్పనపై ఇప్పటివరకు ఎటువంటి లిఖితపూర్వక హామీ ఇవ్వలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల రైతులు గూగుల్ డేటా సెంటర్ స్థలంలో జరుగుతున్న పనులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం విషయంలో అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని పేర్కొంటున్నారు. భూసేకరణలో నిబంధనలు పాటించలేదని, సుమారు 204 ఎకరాల జిరాయితీ, డి-పట్టా, శికాయ్ భూముల విషయంలో సర్వే, రెవెన్యూ లోపాలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ సభలు నిర్వహించకపోవడం వల్ల దళారీలు, బినామీలు లబ్ధి పొందుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక అవినీతి ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. ఒక రెవెన్యూ అధికారిపై బినామీల పేరిట భూముల సేకరణలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు రావడంతో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి, లిఖితపూర్వక హామీ ఇవ్వాలని, అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ గుండు అప్పలరాజు కోరారు.

# ఏప్రిల్ 14 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ నోవా 2 అమ్మకాలు ప్రారంభం




**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** కొత్తగా ప్రారంభించిన నోవా సిరీస్‌లో భాగంగా తమ సరికొత్త డివైస్ 'నోవా 2' విక్రయాలు ప్రారంభమైనట్లు ఏ ఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ప్రకటించింది. రోజువారీ ఉపయోగంలో విశ్వసనీయత, వ్యక్తిగత శైలి ప్రతిబింబించేలా రూపొందించిన నోవా 2, ఏప్రిల్ 14న మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, ఎంపిక చేసిన రిటైల్ ఔట్‌లెట్స్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుంది. ఏఐ ప్లస్ నోవా 2 ధరలు4జీబీ, 64 జీబీ రూ. 8,999 6 జీబీ, 128 జీబీ రూ. 10,999 గా నిర్ణయించారు. మొదటిసారి అప్‌గ్రేడ్ అవుతున్న లేదా ఏ ఐ ప్లస్ కి మారుతున్న వినియోగదారులు రాజీపడకుండా వారికి అవసరమైనవన్నీ అందేలా నోవా 2 చూస్తుంది. ఏప్రిల్ 14న అమ్మకాలు ప్రారంభించి మరింత మంది వినియోగదారులను ఏ ఐ ప్లస్ పరిధిలోకి తీసుకురావాలని మేము ఉత్సాహంగా ఉన్నాము," అని ఏ ఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ సీఈఓ, నెక్స్ట్ క్వాంటం (శ్రీ షిఫ్ట్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మాధవ్ సేథ్ అన్నారు. రోజంతా పనిచేసే శక్తి 6000 ఎం ఏ హెచ్ బ్యాటరీతో కూడిన నోవా 2 రోజంతా స్ట్రీమింగ్, బ్రౌజింగ్, గేమింగ్, మల్టీటాస్కింగ్‌కు సరిపోయేలా రూపొందించబడింది. ఇది నెక్స్ట్‌క్వాంటం ఓ ఎస్ తో కూడిన ఆండ్రాయిడ్ 16 పై పనిచేస్తూ సున్నితమైన, ఆప్టిమైజ్ చేయబడిన అనుభూతి అందిస్తుంది. వినియోగదారులు కంటెంట్‌ను చూస్తున్నా లేదా రోజువారీ పనులు చేస్తున్నా, నోవా 2 స్పష్టమైన విజువల్స్, నిరంతరాయమైన స్క్రోలింగ్ అందిస్తుంది. రోజువారీ వినియోగానికి తగిన కెమెరా, డిజైన్ నిర్మాణం ఈ స్మార్ట్‌ఫోన్‌లో అన్ని రకాల లైటింగ్ పరిస్థితులలోనూ కచ్చితమైన, సహజమైన ఫొటోలు తీయడానికి అనువైన 50 ఎం పీ బ్యాక్ కెమెరా, అలాగే స్పష్టమైన సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఉంది.

# చేతి బోరుకు మరమ్మతులు స్థానికులకు ఉపశమనం



**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని నేలతేరు ప్రాంతంలో చేతి బోరు పాడవడంతో స్థానికులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను గమనించిన గ్రామస్థులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆనందపురం ఎంపీడీవో జానకి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎస్ఎస్ఆర్ మూర్తి పర్యవేక్షణలో చేతి బోరుకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేశారు. దీంతో మళ్లీ తాగునీటి సరఫరా సక్రమంగా ప్రారంభమవడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు వేసవి కాలంలో నీటి కొరత ఎక్కువగా ఉండటంతో బోరు మరమ్మతులు అత్యవసరంగా మారినట్లు స్థానికులు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. అలాగే గ్రామంలోని ఇతర నీటి వనరులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీసులకు ప్రత్యేక సెలవులు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి కీలక నిర్ణయం తీసుకుంది. డైరెక్టర్ జనరల్ కార్యాలయం నుండి ఆర్.సి. నెం. 211/ఈ3/2026 మేరకు ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. పోలీసు విధుల కఠిన స్వభావం, సిబ్బంది చేసే వ్యక్తిగత త్యాగాలను గుర్తిస్తూ వారి మనోధైర్యం, వ్యక్తిగత శ్రేయస్సు పెంపొందించేందుకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి పోలీసు సిబ్బందికి వారి పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవం సందర్భాల్లో సెలవు ఇవ్వాలని ఆదేశించారు. హోదాతో




సంబంధం లేకుండా అందరికీ ఈ సౌకర్యం వర్తింపజేస్తూ కుటుంబ సభ్యులతో ముఖ్యమైన వ్యక్తిగత ఘట్టాలను గడిపే అవకాశం కల్పించడం ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. పోలీసు బలగం చూపుతున్న అంకితభావానికి గౌరవ సూచకంగా ఈ చర్యను ప్రవేశపెట్టినట్లు అధికారులు తెలిపారు. విధుల్లో నిత్యం నిమగ్నమై ఉండే సిబ్బందికి పని-వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించడంలో ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇకపై ఈ రెండు సందర్భాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది సెలవు కోరినపుడు అసాధారణ పరిస్థితులు మినహా సంబంధిత యూనిట్ అధికారులు తప్పనిసరిగా సెలవు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## ఆశక్తిగా పోషణ్ పక్వాడ - అదుర్స్ అనిపించిన వంటల పోటీ



**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ :** సమగ్ర శిశు అభివృద్ధి సేవల ఆధ్వర్యంలో భీమిలి ప్రాజెక్టు పరిధిలోని ఎల్వి పాలెం సెక్టార్ మిందివానిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తండ్రుల కోసం ప్రత్యేకంగా 'సూపర్ డాడీ వంటల పోటీ' నిర్వహించడం ఆకర్షణీయంగా నిలిచింది. పోటీలో పాల్గొన్న తండ్రులు స్థానికంగా లభ్యమయ్యే పదార్థాలతో చిన్నారుల వయస్సుకు తగిన పోషకాహార వంటకాలను సిద్ధం చేసి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. సమతుల్య ఆహారం ద్వారా పిల్లల ఆరోగ్యం, శారీరక వికాసం మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. పిల్లల సంరక్షణలో తండ్రుల పాత్ర ప్రాధాన్యాన్ని వివరిస్తూ, గర్భిణీ స్త్రీల సంరక్షణ (ఏఎన్‌సీ), ప్రసవానంతర సేవలు (పీఎన్‌సీ), తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.వి.వి. రత్నం, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, తల్లులు, తండ్రులు పాల్గొన్నారు. పోషణపై చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## జనరల్ కేటగిరీ ఇల్లులకు 10 లక్షలు పెంచాలి, వెంటనే బిల్లులు చెల్లించాలి..ఆదివాసీ గిరిజన సంఘం



**ముంచంగి పుట్టు, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** జనరల్ కేటగిరి ఇళ్లకు 10 లక్షలు పెంచాలని గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా త్రినాధ్,శ్రీను మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేయలేదని,ఇప్పటికైన మంజూరు అయిన ఇల్లులకు పెరిగిన ధరలకు అనుగుణంగా 10 లక్షల కాస్ట్ పెంచి తోరాగ బిల్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు,గత రెండు సంవత్సరాలు జనరల్ కేటగిరీ ఇల్లు ఇదిగో,అదిగో అన్ని కాలయాపన చేసిన ప్రభుత్వం ఇప్పటికైన పారదర్శకంగా కట్టుదిట్టంగా ఎటువంటి అవినీతికి తావులేకుండా హర్షులకు ఇల్లు అందే విధంగా చూడాలని,అలాగే ఇపుడు తీసుకొంటున్న లబ్ధిదారుడు డేటా సచివాలయం స్థాయిలో తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఇందులో సీఐటీయూ మండల కార్యదర్శి కొర్రా శంకర్ రావు,అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు,

## చెట్టుపల్లిలో నేత్ర సంబంధిత రోగులకు ఉచిత కళ్లద్దాల పంపిణీ





**నర్సీపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం మండలం చెట్టు పల్లి లో కూటమి నాయకుల సారధ్యంలో నర్సీపట్నం కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఇటీవల నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 220 మందికి కంటి వైద్య పరీక్షలు చేయడం జరిగిందని అత్యవసరమైన ఆపరేషన్ నిమిత్తం కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి లో 12 మంది రోగులకు విజయవంతంగా ఆపరేషన్ చేయడం జరిగిందని రోగులను ఇంటికి చేర్చడం జరిగిందని వీరితో పాటుగా 70మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు కూటమి నాయకులు చేతుల మీదుగా సోమవారం అందించడం జరిగిందని, మిగిలిన రోగులకు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలియజేశారు నర్సీపట్నం కిరణ్ కంటి ఆసుపత్రి వారు చేస్తున్నటువంటి కంటి వైద్య సేవలు అభినందనీయమని ఈ కార్యక్రమము నమన్వయపరిచినటువంటి బొల్లాప్రగడ ధనలక్ష్మి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, తాజా మాజీ సర్పంచ్ గజాల నాగరత్నం సూరిబాబు, నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ రత్నం రమణ, జనసేన సీనియర్ నాయకులు మోపాడ సత్య ప్రసాద్, ఎర్ర ఈశ్వరరావు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కలిమి సత్తిబాబు, సామల తాతీయులు, పసుపులేటి అప్పల నాయుడు, ఎలంకాయల తాతీలు, నర్సీపట్నం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది , ఎర్రం శెట్టి పాపారావు పాల్గొన్నారు.

## స్వీకరించిన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి : పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



**పార్వతీపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ప్రజలు ఇచ్చిన సమస్యలను త్వరతరిగిన పరిష్కరించాలని పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అధికారులకు సూచించారు .జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 09 ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం ఉదయం 10.00 గం., నుండి మధ్యాహ్నం 01.00 గ., వరకు జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం,ఎస్సై అశోక్ చక్రవర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 67 ఫిర్యాదుల స్వీకరణ



**అనకాపలి, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 67 ఫిర్యాదులను స్వీకరించారు. భూ తగాదాలు - 35, కుటుంబ కలహాలు - 2, మోసపూరిత వ్యవహారాలు - 5, ఇతర విభాగాలకు చెందినవి - 25 ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి," అని స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిష్కారమైన చందనోత్సవం ఆన్‌లైన్ టికెట్ల సమస్య



**సింహాచలం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి వార్షిక చందనోత్సవానికి సంబంధించి భక్తులకు ఆలయ ఈవో ఒక ముఖ్య ప్రకటన విడుదల చేశారు. సాంకేతిక కారణాల వల్ల నిన్న (తేదీ 12వ) ఆన్‌లైన్ చందనోత్సవం దర్శనం టికెట్ల లింక్ అంతరాయం కలిగింది,. ప్రస్తుతం ఈ సమస్య పరిష్కరించబడిందనీ. సోమవారం నుండి (తేదీ 13వ) ఆన్‌లైన్ టికెట్ల విక్రయ లింక్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిందన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి, ఆన్‌లైన్ ద్వారా టికెట్లను బుక్ చేసుకుని చందనోత్సవ దర్శన భాగ్యాన్ని సులభతరం చేసుకోవాలని కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఈవో తెలిపారు.

## పోలీస్ నిఘాలో నేటి నుంచి ముత్యాలమ్మ జాతర ప్రారంభం నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా



**చింతపల్లి, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతపల్లి గ్రామదేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర ఈ నెల 14 నుంచి 17 వరకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత మధ్య ప్రారంభమైంది. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం ప్రత్యేక డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో ఉండగా, అదనపు పోలీస్ బలగాలను మోహరించి గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ప్రతి కదలికపై నిశితంగా గమనిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జాతర నాలుగు రోజుల పాటు సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం వరకు గ్రామంలోకి వాహనాల రాకపోకలను నిషేధించారు. నర్సీపట్నం వైపు నుంచి వచ్చే వాహనాలు ఏపీఆర్ కళాశాల గ్రౌండ్‌లో, సీలేరు వైపు నుంచి వచ్చే వాహనాలు అంతర్ల గ్రామం వద్ద, చౌడుపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలు డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో పార్క్ చేయాలని సూచించారు. జాతర సందర్భంగా ఈవ్ టీజింగ్, అల్లర్లు, గట్టిగా కేకలు వేయడం, అసభ్య ప్రవర్తన వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం రెండు కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. జాతర శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు పాల్గొన్నారు.

## జీకేవీధిలో గ్యాస్ కష్టాలపై వినతి

- తక్షణ పరిష్కారం కోరిన ఎంపీటీసీ రీమల రాజేశ్వరి



**గూడెంకొత్తవీధి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలో వంట గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని జీకేవీధి ఎంపీటీసీ అల్లూరి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు రీమల రాజేశ్వరి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. మండలంలోని 16 పంచాయతీల ప్రజలు గత రెండు నెలలుగా గ్యాస్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. జీసీసీ ఆధ్వర్యంలో సీలేరు ప్రాంతంలో గ్యాస్ గోడౌన్ ద్వారా కొంతమేర సరఫరా జరుగుతున్నప్పటికీ, ప్రధాన మండల కేంద్రంలో గ్యాస్ అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. వేలాది గ్యాస్ లబ్ధిదారులు నిరాశతో ఉన్నారని, బుక్ చేసిన సిలిండర్లు రద్దవుతున్నాయని, ఓటీపీలు ఇచ్చిన తర్వాత కూడా సరఫరా జరగకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అదే సమయంలో బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు హోటళ్లు, రెస్టారెంట్లు,పెద్దలకు గ్యాస్ సరఫరా అవుతుందని ఆరోపించారు. దీనివల్ల సాధారణ వినియోగదారులు హోటళ్లలో కూడా అధిక ధరలకు టిఫిన్, భోజనాలు కొనాల్సి వస్తోందని చెప్పారు. గూడెంకొత్తవీధి మండలం గిరిజన ప్రాంతం కావడంతో చాలామంది ఆదివాసులు మళ్లీ కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ బుకింగ్ నంబర్ల ఆధారంగా సిలిండర్లు ఎవరికి మంజూరు చేశారో పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని హెచ్చరించిన రీమల రాజేశ్వరి, ఇకనైనా మండలంలోని అన్ని 16 పంచాయతీల ప్రజలకు పూర్తిస్థాయిలో గ్యాస్ అందించాలని కోరారు. సమస్య పరిష్కారం కానట్లయితే కేంద్ర స్థాయికి ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు.

## సామాన్య భక్తులకు సజావుగా దర్శనం : గంటా



**భీమునిపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** సామాన్య భక్తులకు సజావుగా స్వామివారి నిజరూప దర్శనం జరిగేలా చూడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఆయన చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉత్సవ నిర్వహణను ప్రభుత్వం ప్రతిష్టాకరంగా తీసుకుని ఈనెల 15 వ తేదీ నాటికే ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించిందని చెప్పారు. గత ఏడాది చందనోత్సవం నాడు చోటు చేసుకున్న దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా మంత్రుల కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోందని తెలిపారు. సాధారణ రోజుల్లో స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సంఖ్యతో పోల్చుకుంటే చందనోత్సవం, గిరి ప్రదక్షిణ రోజుల్లో కనీసం 10 రెట్లు ఎక్కువ మంది వస్తారని వెల్లడించారు. ఆ సంఖ్యకు తగ్గట్టు సౌకర్యాలు కల్పించడం యంత్రాంగానికి అతి పెద్ద సవాలన్నారు. ఈసారి చందనోత్సవానికి పూర్తి స్థాయి ఈఓ ఉన్న కారణంగా ఉత్సవం మరింత సమర్థంగా జరుగుతుందని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం ఇచ్చిన నియమావళిని స్వామి దర్శనానికి వచ్చే భక్తులు విధిగా పాటించాలన్నారు. దేవస్థానం నిర్దేశించిన స్లాట్ లలో దర్శనాలు చేసుకుని, మిగిలిన భక్తులకు ఇబ్బంది కలిగించకుండా సహకరించాలని కోరారు.

**ఏర్పాట్లను సమీక్షించిన గంటా**

ఈనెల 20 న జరగనున్న చందనోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. క్యూ లైన్లు, మంచినీటి సౌకర్యం, రవాణా, ప్రసాదాలు, పార్కింగ్ తదితర అంశాల గురించి ఈఓ జె. వెంకట్రావు వివరించారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్లలో జారీ చేస్తున్న టికెట్లు.. వాటి స్లాట్ వివరాలు తెలియజేశారు.

**చందనం అరగదీత**

చందనోత్సవాన్ని పురస్కరించుకుని గంటా శ్రీనివాసరావు సింహాచలం ఆలయంలో చందనం చెక్కను అరగదీశారు. సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న అనంతరం సంప్రదాయ దుస్తులలో ఆయన గంధపు చెక్కను అరగదీశారు. సంవత్సరమంతా చందనంతో నిండి ఉండే నృసింహ స్వామి ఒక్క చందనోత్సవం రోజున మాత్రానే నిజరూప దర్శనమిస్తారు. ఈ ఉత్సవం అనంతరం స్వామి వారిని కప్పడానికి చందనాన్ని సిద్ధం చేసే క్రమంలో సోమవారం నుంచి గంధం అరగతీత ప్రారంభించారు. ఈఓ జె. వెంకట్రావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు, ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, గాదు వెంకటప్పడు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలలో పోషణ పక్వాడ పై అవగాహన కార్యక్రమం

**దేవరాపలి, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలో కాశీపురం, దేవరాపల్లి, గ్రామాలలో కె, కోటపాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో దేవరాపల్లి నాలుగవ అంగన్వాడి కేంద్రం లో, ,కాశీపురం శివారు చంద్రయ్యపేట అంగన్వాడి కేంద్రంలో పోషకాహార లోపాన్ని నివారించడం, గర్భధారణ నుండి మొదటి వెయ్యి రోజుల పిల్లలు ఆరోగ్యం పై దృష్టి పెట్టడం, జీవితపు మొదటి ఆరు సంవత్సరాల లో పిల్లల మెదడు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం,మాతృ శిశు ఆరోగ్యం పోషణ, హెల్త్ చెకప్ వంటి కార్యక్రమాలు పై అంగన్వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎం




రాములమ్మ, కాశీపురం సెక్టార్ సూపర్వైజర్ ఎన్ కళ్యాణి అంగన్వాడి కార్యకర్తలు గౌరీ, ఎర్రయమ్మ , ఎం ఎల్ హెచ్ పి సంధ్య, ఏఎన్ఎం శ్రీదేవి,ఆశా కార్యకర్తలు పుష్ప, సుశీల, అంగన్వాడి ఆయా డి,సంతోషి పిల్లల తల్లులు ఎస్ దేవి, లావణ్య,లక్ష్మి, డి సరోజిని , హైమ, నారాయణమ్మ,దేముడమ్మ ,శ్రావణి, పావని తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరంలో కల్యాణ్ జువెలర్స్

**- కల్యాణ్ జ్యువెల్లర్స్, క్యాండెరే షోరూమ్‌లను ప్రారంభించిన సినీనటి శ్రీలీల**




**విజయనగరం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నగరంలోని మహాత్మా గాంధీ రోడ్డులో ప్రముఖ ఆభరణాల సంస్థ 'కల్యాణ్ జ్యువెల్లర్స్' తమ నూతన షోరూమ్‌ను ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా కల్యాణ్ జ్యువెల్లర్స్‌కు చెందిన లైఫ్ స్టైల్ బ్రాండ్ 'క్యాండెరే' నూతన షోరూమ్‌ను కూడా ఒకే ప్రాంగణంలో ప్రారంభించారు. ప్రముఖ సినీనటి శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ రెండు షోరూమ్‌లను ప్రారంభించారు. సాంప్రదాయ ఆభరణాలతో పాటు నేటి తరం యువతను (జెన్ జెడ్), ఉద్యోగినులను ఆకట్టుకునేలా ఆధునిక డిజైన్లను ఈ షోరూమ్‌లలో అందుబాటులో ఉంచారు.

ముఖ్యంగా క్యాండెరే విభాగంలో రూ.10,000 నుండే ఆభరణాల ధరలు ప్రారంభమవుతుండటం విశేషం. పురుషుల కోసం కూడా ప్రత్యేకమైన ట్రెండీ కలెక్షన్లను ఇక్కడ ప్రదర్శించారుషోరూమ్‌ను సందర్శించిన అనంతరం శ్రీలీల మాట్లాడుతూ"నమ్మకం, పారదర్శకత పునాదులుగా ఏర్పడిన కల్యాణ్ జ్యువెల్లర్స్ వంటి బ్రాండ్‌తో అసోసియేట్ అవ్వడం విజయనగరం ప్రజల కోసం ఒకే చోట సంప్రదాయ వివాహ ఆభరణాలు, క్యాండెరే వంటి మోడ్రన్ లైఫ్ స్టైల్ డిజైన్లు అందుబాటులోకి రావడం సంతోషకరం అన్నారు. కల్యాణ్ జ్యువెల్లర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కల్యాణరామన్ మాట్లాడుతూ.. వినియోగదారుల మారుతున్న అభిరుచులకు అనుగుణంగా ప్రపంచస్థాయి ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఆభరణాల వ్యాట్ పై 50 శాతం వరకు తగ్గింపు, అన్ని షోరూమ్‌లలో ఒకే విధమైన గోల్డ్ రేట్ విధానం అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ షోరూమ్‌లో ముహూర్త్, ముద్ర, నిమాహ్, గ్లో, జియా, అనోఖి వంటి ప్రముఖ బ్రాండ్లతో పాటు కొత్తగా రూపొందించిన 'లీలా' కలెక్షన్లు కూడా కొలువుదీరాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నీటి ప్రమాదాల నివారణకు సమన్వయ సమావేశం


- ప్రమాదాల నివారణకు తల్లితండ్రులు జాగ్రత్తతో అవగాహన కల్పించాలి



**గూడెంకొత్తవీధి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలో నీటి ప్రమాదాల నివారినే లక్ష్యంగా అధికారుల ఆదేశాలు అమలు చేయడం జరుగుతుందని తహసిల్దార్ అన్నాజీ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జీకేవీధి మండల కేంద్రంలో అన్ని శాఖల మండల ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇటీవల జిల్లాలో జలాశయాలు, వాగులు, నీటి కుంటలు, జలపాతాల వద్ద విద్యార్థులు జారి ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని, మండల పరిధిలో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు పలు ముఖ్య సూచనలు జారీ చేశారు. గ్రామ స్థాయిలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మహిళా పోలీసులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు నీటి ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే మండలంలోని ప్రతి పాఠశాలలో ప్రతిరోజూ కనీసం 5 నిమిషాలపాటు విద్యార్థులకు నీటి ప్రమాదాలపై అవగాహన కల్పించాలని, ఈ బాధ్యతను ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల అమలుపై ఏటిడబ్ల్యూఓ పర్యవేక్షణ చేపడతారని తెలిపారు.మండలంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలపై నిరంతరం నిఘా ఉంచి, వారు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల ద్వారా విద్యార్థుల ప్రాణ భద్రతను కాపాడాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

# ఎన్ హెచ్ 5 పనులు గడువులోపు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ నిషాంతి.టి

**పాడేరు, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** జిల్లా లో జాతీయ రహదారి (ఏఎ5) విస్తరణ మరియు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిషాంతి.టి అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోగల కలెక్టర్ ఛాంబర్ లో ప్రాజెక్ట్ ఏపీ డి,కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అథారిటీ, సైట్ ఇంజనీర్లు మరియు టీమ్ లీడర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులపై సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నాణ్యతలో రాజీ పడకూడదని,రహదారి పనులు అత్యంత నాణ్యతతో ఉ ండాలని, ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగకూడదని స్పష్టం చేశారు. శాఖ పరమైన ఇబ్బందులు లేకుండా చూసుకొని ?సమన్వయంతో పనిచేయాలి. ఇంజనీరింగ్ అధికారులు మరియు సైట్ టీమ్ లీడర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పనులు జరుగుతున్న సమయంలో ప్రయాణికులకు మరియు స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గడువు అమలను కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌లో



పేర్కొన్న గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయకపోతే అందుకు ఎదురయ్యే సమస్యలు, చర్యలకు మీరే బాధ్యులని హెచ్చరించారు. ఈ సమావేశంలో, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడి ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మ, ఎన్ హెచ్ 5 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఆర్డీవో ఇంచార్జి ఆర్డిఓ ఎం వి ఎస్ లోకేశ్వరరావు, ఏపీ డి నిధిచౌదరి, నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్, సైట్ ఇంజనీర్ లోకేష్ షరీఫ్, టీం లీడర్ శ్రీనివాస్, ఎన్ హెచ్5 ప్రతినిధులు, కాంట్రాక్టర్స్ వేదాద్రి ప్రైవేట్ లిమిటెడ్, ఇంఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, టి ఎస్ ఆర్ నిర్మన్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ ఆర్ సి ఇంఫ్రా ప్రైవేట్ లిమిటెడ్,వివిధ విభాగాల ఇంజనీర్లు మరియు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రామాటాకీస్ కూడలిలో ఘోర రోడ్డు ప్రమాదం..మహిళ మృతి

**ఒకటి తరువాయి** ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం చెందింది. హైదరాబాద్‌కు చెందిన రోజారాణి తన తమ్ముడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఇటీవల విశాఖకు వచ్చినట్లు సమాచారం. తమ్ముడికి శస్త్రచికిత్స జరగనున్న నేపథ్యంలో పరామర్శించేందుకు వచ్చిన ఆమె, పనిమీద తమ్ముడితో కలిసి స్కూటీపై ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు వెళు ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు రామాటాకీస్ కూడలిలో స్కూటీని ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రోజారాణి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. తమ్ముడు గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. రామాటాకీస్ వంటి రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణపై మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు బజార్, ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే



**చోడవరం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** చోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు సోమవారం చోడవరం రైతు బజార్ పనులను . ఎమ్మార్వో ఆఫీస్పరిశీలించారు. అలాగే అక్కడ ఉన్న డ్రైనేజ్ వ్యవస్థని కూడా పరిశీలించి ఆ డ్రైనేజీని సరి చేయమని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి అక్కడ పరిస్థితిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పడకలను పరిశీలించి వాటిని విస్తరించేందుకు గల అవకాశాల గురించి సమీక్షించరు. తదుపరి హాస్పిటల్ పై నిర్మించ తలపెట్టిన సెకండ్ ఫ్లోర్ కట్టడానికి శంకుస్థాపన చేశారు. తదుపరి చోడవరంలో అన్న క్యాంటీన్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే తగు సూచనలు చేశారు. త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పసలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.10 వేల విరాళం



**దేవదాపల్లి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో పసలమ్మతల్లి ఆలయ అభివృద్ధి నిర్మాణ పనులకు గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు చేతుల మీదుగా హనుమాన్ యూత్ వారికి అందజేసిన నమ్మి దేముళ్ళు లీల దంపతులు పదివేల రూపాయలు విరాళం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలేటి నాగరాజు, వంజంగి సూర్యనారాయణ, సబ్బవరపు మాలి బాబు, ముత్యాల నాయుడు, అచ్చిబాబు,నాయుడు తదితరులు పాల్గొన్నారు

# విశ్వవిద్యాలయ వ్యాసరచన పోటీలలో అవంతి విద్యార్థి ప్రతిభ



**తగరపువలస,, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** విశ్వ విద్యాలయ వ్యాసరచన పోటీలలో అవంతి విద్యార్థి ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొందింది. విజయనగరం జె.ఎన్.టీ.యూ గురజాడ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలలో తగరపువలస, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డేటా సైన్స్ విభాగములో ప్రథమ సంవత్సరం చదువుతున్న శృతి కుమారి పాదే ప్రథమ బహుమతి కి ఎంపిక చేసినారు. ఈ సందర్భంగా అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్స్ డా. బి మురళీకృష్ణ, విభాగాధిపతి పులి శ్రీలక్ష్మి , డైరెక్టర్లు డా. ఏ. చంద్రశేఖర్, ఎన్.విశ్వ ప్రసాద్, గొండు చిన్నయ్య తదితరులు శృతి కుమారి పాదేకి అభినందనలు తెలియచేశారు.

# మండల పరిషత్ పీజీఆర్ఎస్ కు 18 దరఖాస్తులు



**ముంచంగిపుట్టు , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముచింపుడు మండలంలోని మండల ప్రజా పరిషత్ జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 18 దరఖాస్తులు వచ్చాయని మండల ప్రజా పరిషత్ అధికారులు తెలిపారు .డ్రింకింగ్ వాటర్ సమస్య ఆర్డబ్ల్యూఎస్ వారికి వచ్చిన ఫిర్యాదులు 7.మండల రెవెన్యూ శాఖ వారికి వచ్చిన అర్జీలు 3.హౌసింగ్ శాఖ వారికి వచ్చిన అర్జీలు 1. వెలుగు డిపార్ట్మెంట్ వారికి వచ్చిన అర్జీలు 1.ఏఈ పిర్ తారు రోడ్లు నిమిత్తం 4.గ్రామీణ ఉపాధి హామీ పథకం 1. గిరిజన సంక్షేమ శాఖ రహదారులు నిమిత్తం 1. మొత్తం -18. దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో 'నారీ శక్తి' పై కార్యక్రమం




**భీమునిపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :**స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 'నారీ శక్తి' అనే అంశంపై సోమవారం ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహి ంచారు. మహిళా సాధికారతపై చురుకైన చర్చల ద్వారా విద్యార్థులలో ఆలోచనలను రేకెత్తించడం ప్రధాన లక్ష్యం గా చెప్పారు. నారీ శక్తి వందన్ అధినియం, 2023 (మహిళా రిజర్వేషన్ బిల్లు) తక్షణ అమలుపై అవగాహన కల్పించడం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభావవంతమైన మహిళా సంక్షేమ పథకాలను ఈ చర్చల్లో ఏకీకృతం చేయడం ముఖ్యం గా చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.మురళీ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశం - సంస్థాగత బలోపేతంపై దిశానిర్దేశం



**ఆనందపురం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం దుక్కవానిపాలెం గ్రామంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. మండల అధ్యక్షులు పిల్లా విజయ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు కైలాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, కేడర్ సమన్వ యం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. బీఎల్ఓ, ఎస్ఐఆర్ ప్రక్రియలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయడంతో పాటు, శక్తి కేంద్ర ప్రముఖులతో ముఖాముఖి చర్చలు నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై విశ్లేషణ చేపట్టారు.పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలపై సూచనలు అందించడంతో పాటు, సభ్యత్వ విస్తరణ, ప్రజలతో మమేకం అయ్యే విధానాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం వంటి అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ప్రతి శక్తి కేంద్రంలో చురుకైన పాత్ర పోషించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం కో-కన్వీనర్ వాసు, ఉప్పాడ అప్పారావు, పి.వి.వి. ప్రసాద్ పట్నాయక్, మీసాల రామునాయుడు, గంగిరెడ్డి వెంకటరావు, మాదాబత్తుల బుజ్జి, ప్రభాస్ వర్మ, డి.పి. రాజు, అడ్డూరి సురేష్, పిల్లా సూర్యనారాయణ, బంకసీతం నాయుడు, కృష్ణారావు, అడ్డూరి ఆనంద్, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలకు సర్వం సిద్ధం

## - నేటి నుంచి 17 వరకు ఘనంగా ఉత్సవాలు

**చింతపల్లి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :**చింతపల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామమంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ప్రతి వీధి వెలుగులతో కళకళలాడుతోంది. రాత్రి వేళల్లో ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా వంటి సౌకర్యాలపై దృష్టి సారిస్తూ అవసరమైన ఏర్పాట్లు చేసింది. భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా మార్గాలను సర్దుబాటు చేశారు. తీర్థ మహోత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండడంతో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు కూడా చురుకుగా సహకరిస్తున్నారు.

# లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోండి

- అడిషనల్ ఎస్పీకి వినతి పత్రం అందజేసిన మడక శివపార్వతి



**లంకెలపాలెం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** తరచూ ప్రమాదాలు జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అడిషనల్ ఎస్పీకి సోమవారం సంరక్షణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు మడక శివపార్వతి వినతిపత్రం అందజేశారు. అతిపెద్ద నాలుగు రోడ్ల కూడలి అయిన లంకెలపాలెం జంక్షన్ లో ప్రమాదాలు జరగడానికి కారణాలపై పరిశీలన చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా గాజువాక నుండి అనకాపల్లి వైపు వచ్చే ఫ్రీ లెఫ్ట్ ను పెంచాలని, ఉదయం సాయంత్రం వేళల్లో అనధికారిక పార్కింగ్ లను అరికట్టాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా లంకెలపాలెం జంక్షన్ లో రద్దీకి తగ్గట్టుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని పెంచాలని, ఫార్మా బస్సుల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, బొగ్గు మరియు ఫ్లైయాష్ లారీల రవాణాకు సమయపాలన ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బంతి కోరు గోవిందరాజు, తెలుగుదేశం నాయకులు కర్రి ప్రసాద్, ఆరి రవికుమార్, మడక తనూ రాజ్ నాయుడు పాల్గొన్నారు.

# మహిళల స్వాలంభన, అభయ హస్తం పేరుతో పెట్టిన పెట్టుబడి పొదుపు తిరిగి చెల్లించాలి

## అసభ్య పదజాల డిపిఎం పై చర్య తీసుకోవాలి : సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** డ్వాక్రా పొదు పు సంఘాల మహిళలకు ఇన్సూ రెన్స్ నిమిత్తం చెల్లించిన స్వాలం భన, అభయహస్తం పేరుతో సభ్యులు వద్ద రోజుకి రూపాయి చొప్పున సంవత్సరానికి 36 రూపాయలు వసూలు చేశారని ఈ పథకం ప్రస్తుతం నిలిపి వేశారని తక్షణం పొదుపు డబ్బులు తిరిగి మహిళా పొదుపు సంఘాలకు చెల్లించాలని సిఐటీయు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ మేరకు ఐకెపి వివో ఏల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళ వారం డుంబ్రిగుడ మండలం తాహాసిల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్స్ సాధనకై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీర్ఘకాలంగా క్షేత్రస్థాయిలో డ్వాక్రా మహిళలకు అనేక సేవలందిస్తున్న వివోఏలకు వేతనాలు పెరగలేదని రోజురోజుకు ధరలు పెరుగుతున్న తగిన విధంగా వేతనాలు పెరగకపోవడంతో వివో ఏలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పొదుపు మహిళలకు 10 లక్షల వరకు వడ్డీ రాయితీ ఇస్తామని ఎన్నికల హామీ తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల స్త్రీ నిధి ఇన్సెంటివ్, మూడు నెలల పక్క వేతనాలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని ,పొదుపు మహిళలకు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిమ్ కార్డులు మొబైల్స్ ఇవ్వాలని అన్నారు. జిల్లా డిపిఎం మార్టిన్ కింది స్థాయి ఐకెపి వివోఏల పట్ల అసభ్య పదజాలలతో గిరిజన ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరిగాలేదని ఇలాంటి ఉద్యోగులను తక్షణం బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అతని మీద చర్య తీసుకోవాలని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కిల్లో భాస్కరరావు , మండల ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరావు, కోశాధికారి ప్రసాద్ రావు, ఆ సంఘం నాయకులు భగత్ రామ్ , వివో ఏలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొదకొండమ్మ అమ్మవారి పందిరి రాట

- అమ్మవారి పండుగ ముహూర్తపు రాట వేస్తున్న శాసన సభ్యులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు





**పాడేరు , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ఉత్తరాంధ్ర విల వేల్పు గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ.శ్రీ.శ్రీ మోద కొండమ్మ అమ్మవారి మహోత్సవాలు మే 10,11,12 తేదీల్లో మూడు రోజుల పాటు అతి వైభవంగా జరిగే పండుగ సందర్భంగా పాడేరు శాసన సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో సోమవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మేళా తాళాలతో సంప్రదాయ నృత్యాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా సతకంపట్టు వద్ద అర్చకులు వేదమంత్రాలతో ఆలయ కమిటీ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు భక్తులు చేతులు మీదుగా సతకంపట్టు వద్ద ముహూర్తం పందిరి రాట వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులైనా మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ,ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పలాసి క్రిష్ణ రావు , కిల్లో గంగన్న పడాల్, కొట్ట గుల్లి సుబ్బా రావు, ప్రధాన కార్యదర్శి లు,వర్తన పిన్నయ్య దొర, వంతినిభ రాజబాబు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి,కూడ సురేష్ కుమార్, బూరెడ్డి రాము, కోశాధికారి మత్స్య రాస కిషోర్ కుమార్ రాజు, సల్ల రామ క్రిష్ణ, డాక్టర్ తమర్బ నర్సింగరావు, కొట్టగుల్లి సింహాచలం నాయుడు, జీ.కే వీధి జడ్పీటీసీ కిముడు శివరత్నం, ఎంపీటీసీ గంగపుజారి శివ కుమార్, బోనంగి రమణ, కేజియా రాణి, తడబరికి సురేష్ కుమార్,లకే రత్నబాయి, మరియు ఓం శాంతి భక్తులు,ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పాల్తేరులో కోటమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**పాయకరావుపేట, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** మండలంలోని పాల్తేరులో కోటమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రాంబాబు చెరువులో ఉన్న అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించగా, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన పండితులు ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్తేరు తలుపులమ్మ దేవస్థానం ధర్మకర్త దేవవరపు వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ కొమ్మిరెడ్డి సత్తిబాబు, ప్రభావతి, కొమ్మిరెడ్డి బుల్లియ్య, కీర్తి నారాయణరావు, కొమ్మిరెడ్డి అంజి, దేవవరపు నర్సింగరావు, దేవవరపు బుల్లిబాబు,కీర్తి గోవిందు, కర్రి రామారావు, కొమ్మిరెడ్డి సుబ్బారావు, కొమ్మి రెడ్డి రాము, కొమ్మిరెడ్డి రాజు, కొమ్మిరెడ్డి దివాణం, కొమ్మిరెడ్డి బాబి, కొమ్మిరెడ్డి చెల్లన్న, కొమ్మిరెడ్డి నాగేశ్వరరావు, కొమ్మిరెడ్డి ఈశ్వరరావు, కొమ్మిరెడ్డి ఎల్లారం, రెడ్డెం రంగయ్య, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# క్రికెట్ పందేల ముఠాపై ఉక్కుపాదం

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నగరంలో అక్రమంగా క్రికెట్ పందేలు నిర్వహిస్తున్న ముఠాపై పోలీసు కమిషనరేట్ ఉక్కుపాదం మోపింది. నిషేధిత పందేల వేదికల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్న ముఠాను సైబర్ నేరాల విభాగం పోలీసులు చాకచక్యంగా గుర్తించి నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ చర్యతో నగరంలో అక్రమ పందేల కార్యకలాపాలపై పోలీసులు కఠిన వైఖరి అవలంబిస్తున్నారని స్పష్టమైంది. అరెస్టు అయిన వారిలో వియ్యపు కొండబాబు (47), పోలవరపు సంతోష్ కుమార్ (33), ధర్మవరపు వెంకటి (33), కిలుము రాంబాబు అలియాస్ శ్రీరామ్ (39) ఉన్నారు. వీరు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారని, ఒక సమన్వయంతో పందేల కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా నిందితులు ప్రత్యేక పందేల వేదికను ఉపయోగించి క్రికెట్ మ్యాచ్‌లపై పందేలు నిర్వహిస్తూ, తక్కువ మొత్తంలో పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పి అమాయక ప్రజలను ఆకర్షించినట్లు బయటపడింది. ఈ క్రమంలో ప్రజలను మోసం చేస్తూ భారీ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. పందేలు నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ తమ కార్యకలాపాలను విస్తరించినట్లు కూడా దర్యాప్తులో వెల్లడైంది. సైబర్ నేరాల విభాగం పోలీసులు సుదీర్ఘంగా గూఢచారి విచారణ చేపట్టి, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితులను గుర్తించారు. తదనంతరం ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, వారికి పద్నాలుగు రోజుల న్యాయ నిర్బంధం విధించబడింది. నిందితుల వద్ద నుండి పందేల నిర్వహణకు వినియోగించిన మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డైరీలు, నోటుపుస్తకాలు తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఉన్న సమాచారాన్ని ఆధారంగా తీసుకుని మరింత విస్తృతంగా దర్యాప్తు కొనసాగిస్తూ, ఈ ముఠాకు సంబంధాలు ఉన్న ఇతర వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. ఇక ప్రజలను అప్రమత్తం చేస్తూ, అక్రమ పందేల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే మోసపూరిత ప్రచారాలను నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని హెచ్చరించారు. ఎవరైనా పందేలు నిర్వహిస్తున్నట్లు గమనించినా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ పందేల నిర్మూలన కోసం పోలీసులు నిరంతర చర్యలు కొనసాగిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ఆర్థిక రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

# ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లక్ష్యం

- గర్భిణులు & బాలింతల్లో పోషకాహార అవగాహన పెంచడం మన బాధ్యత :టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** సమాజంలో ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించాలంటే తల్లి శిశు సంక్షేమమే మూలాధారం అని గుర్తించిన కూటమి ప్రభుత్వం, పోషకాహార లోప నిర్మూలనపై దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పెందుర్తి పరిధిలో గాజువాకలో నిర్వహించిన పోషణపక్వాడ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం కేవలం ఆరోగ్య కార్యక్రమం మాత్రమే కాదు, అది రాష్ట్ర భవిష్యత్తును బలోపేతం చేసే సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. పోషణపక్వాడ కార్యక్రమాల ద్వారా ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో తల్లులు, గర్భిణీలు, బాలింతలకు విస్తృత అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గర్భధారణ నుంచి చిన్నారి రెండేళ్లు నిండే వరకు ఉన్న మొదటి 1000 రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో తల్లి పోషణ, శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి కుటుంబానికి పోషకాహారం ప్రాముఖ్యతను చేరవేస్తున్నామని తెలిపారు. "పోషిత్ భారత్" లక్ష్యంతో జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, సాంప్రదాయ ఆహారాన్ని ప్రోత్సహించే దిశగా చైతన్యం కల్పిస్తున్నామని, ప్యాకెట్ ఆహారాల ప్రభావంపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని చెప్పారు. అలాగే 3 నుంచి 6 సంవత్సరాల వయస్సులో పిల్లల మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ఈ దశలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పల్లా పేర్కొన్నారు. పిల్లలతో మాట్లాడడం, ఆడించడం, కథలు చెప్పడం ద్వారా వారి అభివృద్ధికి బలమైన పునాది వేయాలని సూచించారు. కుటుంబ స్థాయిలోనే ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు పురుషుల భాగస్వామ్యాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ల ద్వారా "మొదటి 1000 రోజులు కీలకం", "జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంటి వంటనే ఆరోగ్యానికి మార్గం", "పిల్లలతో గడిపే సమయమే వారి భవిష్యత్తు" వంటి సందేశాలను ప్రజలకు చేరవేశారు. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో పోషణపక్వాడ కీలక పాత్ర పోషిస్తుందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులకు మరింత గుర్తింపు




- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- సంతబొమ్మాళి నూతన మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులను అభినందించిన మంత్రి
- సంతబొమ్మాళి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా
- సంతబొమ్మాళి మండల నాయకులతో ప్రత్యేక సమావేశం నూతన కమిటీకి అభినందనలు

**నిమ్మాడ, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** ప్రతి కార్యకర్తకు, నాయకులకు గ్రామ స్థాయిలో మరింత గౌరవం, గుర్తింపు వచ్చే విధంగా పార్టీ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల నియమితులైన మండల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిపారు. ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలుగు దేశం పార్టీకి సంతబొమ్మాళి మండలంతో ఎన్నో ఏళ్లుగా విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ప్రతి ఎన్నికల్లో అధిక మెజార్టీని అందిస్తూ పార్టీకి బలం చేకూరుస్తున్న ఈ ప్రాంత ప్రజలను, కార్యకర్తలను అభినందించారు. దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు గారి నుంచే ఈ ప్రాంతానికి పార్టీతో అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఈ మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత 21 నెలల కాలంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్నలు పొందుతున్నామని అన్నారు, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఇంటికి సుమారు రూ.624 కోట్ల వ్యయంతో స్వచ్ఛమైన తాగునీరు అందించే కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేరేడి బ్యారేజ్ నిర్మాణానికి ట్రిబ్యునల్ లో అనుకూలంగా రావడం చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. బ్యారేజ్ పూర్తయితే సాగు, తాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కారమై జిల్లా సస్యశ్యామలం కానుందని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలంటే కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంతబొమ్మాళి నూతన మండల అధ్యక్షుడు సుగ్గు శాంతిస్వరూప్ రెడ్డి, పి. శ్రీను, బాలామణి, వసంతరావు తదితర కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శిగా రెండోసారి నియమితులైన తంగేటి శివ కుమార్





**అనకాపల్లి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ):** భారతీయ జనతా యువ మోర్చా అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తంగేటి శివ కుమార్ రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో జిల్లా కార్యదర్శిగా, ఆపై జిల్లా ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి ఆయన అందించిన విశేష సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం, మరోసారి ఆయనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించింది.

**సీఎం రమేష్ విజయంలో కీలక పాత్ర :**

గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన సీఎం రమేష్ గెలుపు కోసం తంగేటి శివ కుమార్ అహర్నిశలు కృషి చేశారు. యువతను ఏకం చేయడంలో, క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ఉధృతం చేయడంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకం. శివ కుమార్ నాయకత్వంలోని యువ మోర్చా శ్రేణులు ఎంపీ భారీ మెజారిటీ విజయం లో ముఖ్య భూమిక పోషించాయి. ఈ సందర్భంగా తంగేటి శివ కుమార్ మాట్లాడుతూ: "నాపై నమ్మకం ఉంచి రెండోసారి ఈ బాధ్యత'ను అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి ,యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావు కి యువ మోర్చ జిల్లా అధ్యక్షులు రంగం రమేష్ కి గేదెల స్వరూప్‌కి మరియు జిల్లా నాయకత్వానికి, ముఖ్యంగా మన ఎంపీ సీఎం రమేష్ కి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. గతంలో జిల్లా కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో ఈసారి పార్టీని మరింత పటిష్టం చేస్తాను. ముఖ్యంగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో యువతను చైతన్యవంతులను చేస్తూ, ఎంపీ మార్గదర్శకత్వంలో జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలను, ఎంపీ అభివృద్ధి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా లక్ష్యం," అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల జిల్లా బిజెపి మరియు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు శివ కుమార్ కు ఘనంగా అభినందనలు తెలియ జేశారు.

# విశాఖలో ట్రాఫిక్ రూల్స్..జరభద్రం

## ఒక్క రోజులో 2,474 కేసులు నమోదు

**విశాఖ క్రైమ్, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నగరంలో వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు అధికమవుతూ రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశంతో నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, మోటారు వాహనాల చట్టం ప్రకారం భారీ ఎత్తున కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారిపై 1209 కేసులు నమోదు చేయగా, వెనుక కూర్చున్న ప్రయాణికులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై 226 కేసులు నమోదు చేశారు. ముగ్గురు కలిసి ప్రయాణించిన వారిపై 112 కేసులు నమోదు చేయబడగా, అధిక వేగంతో వాహనాలు నడిపిన వారిపై 223 కేసులు నమోదు చేశారు. అలాగే మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనం నడిపిన వారిపై 19 కేసులు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వారిపై 6 కేసులు, చిన్నారులు వాహనాలు నడిపిన ఘటనల్లో 2 కేసులు నమోదు చేశారు. తప్పుడు పార్కింగ్ చేసిన వాహనాలపై 114 కేసులు నమోదు చేయడంతో పాటు, 77 వాహనాలను తరలించి చర్యలు తీసుకున్నారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై 47 కేసులు నమోదు చేయగా, మొత్తం 58 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇతర రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలపై 501 కేసులు నమోదు చేయడంతో మొత్తం 2,474 జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు.ఇదే సమయంలో రవాణా శాఖతో కలిసి 11 ప్రైవేటు మరియు ఆర్టీసీ బస్సులను తనిఖీ చేసి నిబంధనల అమలును పరిశీలించారు. నగరంలో బైక్ రేసింగ్, నిర్లక్ష్యంగా వాహనం నడపడం, మార్పులు చేసిన శబ్ద యంత్రాలను వినియోగించడం వంటి ఉల్లంఘనలపై కూడా కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని పోలీసులు హెచ్చరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం వ్యక్తిగత భద్రత కోసం అవసరమని, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో సురక్షిత ప్రయాణ వాతావరణం కల్పించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

# చెట్టుపల్లిలో నేత్ర సంబంధిత రోగులకు ఉచిత కళ్లద్దాల పంపిణీ

**నర్సీపట్నం , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం మండలం చెట్టు పల్లి లో కూటమి నాయకుల సారధ్యంలో నర్సీపట్నం కిరణ్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఇటీవల నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 220 మందికి కంటి వైద్య పరీక్షలు చేయడం జరిగిందని అత్యవసరమైన ఆపరేషన్ నిమిత్తం కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి లో 12 మంది రోగులకు విజయవంతంగా ఆపరేషన్ చేయడం జరిగిందని రోగులను ఇంటికి చేర్చడం జరిగిందని వీరితో పాటుగా 70మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు కూటమి నాయకులు చేతుల మీదుగా సోమవారం అందించడం జరిగిందని, మిగిలిన రోగులకు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలియజేశారు నర్సీపట్నం కిరణ్ కంటి ఆసుపత్రి వారు చేస్తున్నటువంటి కంటి వైద్య సేవలు అభినందనీయమని ఈ కార్యక్రమము సమన్వయపరిచినటువంటి బొల్లాప్రగడ ధనలక్ష్మి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, తాజా మాజీ సర్పంచ్ గజాల నాగరత్నం సూరిబాబు, నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ రత్నం రమణ, జనసేన సీనియర్ నాయకులు మోపాడ సత్య ప్రసాద్, ఎర్ర ఈశ్వరరావు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు కలిమి సత్తిబాబు, సామల తాతీయులు, పసుపులేటి అప్పలనాయుడు, ఎలంకాయల తాతీలు, నర్సీపట్నం శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది , ఎర్రం శెట్టి పాపారావు పాల్గొన్నారు.

# అప్పన్న స్వామిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

## ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన అధికారులు

**సింహాచలం, ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :** సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామిని హోం మంత్రి సోమవారం దర్శించుకున్నారు అనంతరం.ఈ నెల 20న సింహాచలం అప్పన్న స్వామివారి చందనోత్సవం సందర్భంగా సింహగిరిపై ఏర్పాట్లను హోం మంత్రి అనిత. పరిశీలించారు. ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు.భక్తులకు మౌలిక వసతులు, పార్కింగ్ పై అధికారులతో చర్చించారు.ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు మంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్.బృందాలు ఆలయం వద్ద ఉండాలని మంత్రి ఆదేశించారు.సీసీ టీవీ కెమెరాలు ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయాలనీ,

ఏఐ టెక్నాలజీని ఉపయోగించాలనీ. పెద్ద సంఖ్యలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు భక్తులకు ఇవ్వాలనీ. సూచించారు. ఈ ఏర్పాటు పర్యవేక్షణలో విశాఖ నగర పోలీస్ కమిషనర్గా శంక బ్రత బాగ్చి,జాయింట్ కలెక్టర్ విద్యాధరి, సింహాచలం ఆలయం ఈవో వెంకటరావు పాల్గొన్నారు.

**హోం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్**

చందనోత్సవం ఒక అపురూపమైన ఘట్టం.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు స్వామివారి నిజరూప దర్శనానికి వస్తారు.చందనోత్సవం ఏర్పాట్లపై ఇటీవల మంత్రుల బృందం కూడా సమీక్షించాం. సామాన్య భక్తుల దర్శనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం.గత సంవత్సరం స్వామివారి చందనోత్సవానికి లక్ష ఇరవై వేల మంది భక్తులు వచ్చారు. ఈ సంవత్సరం రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారి దర్శనాలు ప్రారంభమవుతాయి. పది చోట్ల మెడికల్ క్యాంపులు, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ఏర్పాటు చేస్తున్నాము. రెండు గంటలు మాత్రమే అంతరాలయం దర్శనాలు ఉంటాయి.తెల్లవారుజామున ఐదు గంటల తర్వాత అంతరాలయ దర్శనాలను నిలిపి వేస్తున్నాం. అన్నారు.

# నిర్లక్ష్యానికి తావులేదు. సిబ్బందికి ఏఎస్పీ కఠిన ఆదేశాలు

**చింతపల్లి , ఏప్రిల్ 13 ( మనం న్యూస్ ) :**చింతపల్లి ముత్యాలమ్మ తల్లి పండుగ నేపథ్యంలో విధుల్లో నిర్లక్ష్యం అసలు సహించబోమని ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా స్పష్టం చేశారు. ప్రతి పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన ప్రాంతాల్లో కచ్చితంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జనసమ్మర్ధం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.